# 'భో'జనపదం

## జానపద సాహితీ వ్యాసాలు

డా॥ తాటికాయల భోజన్న

# *'Bho' janapadam*

(Folk Literary Esays)

By Dr.Tatikayala Bojanna

M.A, T.P.T, M.Phil, NET, SET, Ph.D

*Frist Edition: 20 June, 2021*

© Author

Copies : 300

Price : 100

**ISBN : 978-93-5473-761-9**

For Copies:

*Tatikayala kavitha*

H .NO: 3-85, Hanumanwada,

Dharmapuri, Jagitial. 505425.

CELL : 9704383592

Email Id : bhojanna87@gmail.com

*Cover Pages Designe :* Padya suman

Published By:

*Anandi Prachuranalu*

Dharmapuri, Jagitial

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| అభినందన | రాచపాళెం చంద్రశేఖర రెడ్డి | i - iv |
| భోజ పదాలు | | v |

1.జానపద పొడుపు కథలలో మానవ జీవన చిత్రణ 01
2.జానపద గేయాలలో ప్రజాజీవనం 10
3.పూర్వ కరీంనగర్ జిల్లా జానపదుల సమాజం, భాష, సంస్కృతి 21
4.కరీంనగర్ జిల్లా జానపద కథలలో ప్రతిఫలించిన సామాజికాంశాలు 29
5.జానపద సామెతలలో ప్రతిఫలించిన మానవ జీవనం 39
6.కరీంనగర్ జిల్లా జానపదుల మనస్తత్వ చిత్రణ 49
7.కరీంనగర్ జిల్లా జానపద కథలో ప్రతిఫలించిన భక్తిభావన 54
8.కరీంనగర్ జిల్లా జానపద కథలు - పరిశోధన 60
9.జానపద కథలు సామాజిక పరిశీలన 65
10.ధర్మపురి మండల జానపదుల భాష, సంస్కృతి 69
11.తెలంగాణ పునర్నిర్మాణంలో జానపద విజ్ఞాన భాగస్వామ్యం-పరిశీలన 80
12.జానపద కథ వెలికితీతలో నా అనుభవాలు, జ్ఞాపకాలు 87
13.ధర్మపురి మండల శిష్ట - జానపదుల భాషా విశ్లేషణ 94
14.కరీంనగర్ జిల్లా జానపద కథల వైశిష్ట్యం - విశ్లేషణ 96
15.కరీంనగర్ జిల్లా జానపద కథలు - మార్గదర్శక సూత్రాలు 102
16.జానపద కథలలో ప్రతిఫలించిన వివిధాంశాల చిత్రణ 110

# 1.జానపద పొడుపు కథలలో మానవ జీవన చిత్రణ

సకల చరాచర జీవకోటిలో మానవుడిగా జన్మించడం వరం. ఆ వరం ఆలోచించడం, మాట్లాడడం,అని అందరూ చెప్పేమాటే, కానీ విచక్షణలో, నైతిక విలువలలో,సర్దుబాటులో, ప్రేమానురాగాలలో, దయాగుణంలో, దార్శానికతలో, మానవుడికి మానవుడే సాటి. మానవుడిలో ఎక్కువగా ఇతరులని ఆకర్షించేది భాషణమే (మాట్లాడే తీరు).అదే మనిషికి భూషణంగా పరిణమించింది. (అలంకారం). ఆ మాటల పరంపరలో అనేక సామెతలు, సూక్తులు, పొడుపు కథలు, జాతీయాలు మొదలైనవన్ని సహకరిస్తాయి. వీటి తోడ్పాటు లేకుండా మాట్లాడడం చాలా కష్టం. అలాంటి మాటలు మనుషులకు ఆనందాన్ని ఇవ్వలేవు.

వ్యక్తి వక్తగా ఎదగడానికి అతని కుటుంబ వాతావరణం,సమాజం చేయూతనిస్తూ ఉంటుంది. ఈ కుటుంబమే జానపద కుటుంబం. ఈ సమాజమే జానపద సమాజం. జానపదాంశాలు తాకకుండా మాట్లాడే మంచి వక్తలు ఉన్నారంటే అది నమ్మశక్యంకాని విషయమే అవుతుంది. జానపద సాహిత్యంలో గేయం తరువాతి స్థానం జానపద కథలకే దక్కుతుంది. ఈ జానపద కథలు గేయ కథలుగా, వచన కథలుగా పరిణమించాయి. ఈ వచన కథలలో అంతర్భాగమే పొడుపు కథలని చెప్పవచ్చు. పొడుపు కథకి ఉదయం, జ్ఞానం అనే అర్థాలున్నట్లు తెలుస్తుంది. మానవులకు పొడుపు కథలు వినోదాన్ని పంచుతూనే విజ్ఞానాన్ని పెంపొందిస్తాయి. పొడుపు కథలని ఆంగ్లములో RIDDLES అని, సంస్కృతంలో ప్రహేళిక అని, తెలుగు ప్రాంతంలో విడుపు కథలు, తట్టు కథలు, మారు తట్టు, మారు కథలు, శాస్త్రాలు, (సాత్రాలు), సమస్యలు, సవిచ్చులు, అడ్డుకథలు, ఒడ్డు కథలు, వేసే కథలు, విప్పే కథలు,

చిటుకలు, యక్షప్రశ్నలు అని రకరకాలుగా జానపదులు పిలుచుకుంటున్నారు.

పొడుపు కథ లక్షణాలు పండితుల అభిప్రాయం ప్రకారం “సంక్షిప్తత, నిగూఢత, అపార్థధ్యోతకత, కథాత్మకత, కథారహితాత్మకత, ప్రతీకాత్మకత, ఘటనావిశిష్టత, విధినిషేధాత్మకత, లోకోక్తి రమణీయకత, లయాత్మకత, చమత్కారచారుత, దృశ్యాత్మకత, అలంకారికత, సమస్యాత్మకత, రసాత్మకత, ధ్వన్యాత్మకత, సాంప్రదాయకత, కవితాత్మకత అనే లక్షణాలు ఉంటాయని నిర్ధారించడం జరిగింది” (పొడుపు కథలు ఒక పరిశీలన, పుట: 07). పొడుపు కథలు మనిషి అంతరాలల్లో ఉన్న అనేక రుగ్మతలను రూపుమాపి, కుతూహలన్ని, నమ్మకాన్ని, హాస్యన్ని, చమత్కారాన్ని, చురుకుదనాన్ని కలగలిపి వడ్డిస్తాయనడంలో అతిశయోక్తి ఏ మాత్రము లేదు. ఆనాటి చమత్కారం, చురుకుదనం, హాస్యాన్ని పండించే నైపుణ్యం ఈనాటి సమాజంలో చాలా పాళ్లు తగ్గిందనేది స్పష్టమౌతున్న సత్యం. పూర్వ కాలంలో చక్కటి వినోదాన్ని, ఉల్లాసాన్ని పొడుపు కథలు అందిచాయి. జానపద పండితులు పొడుపు కథలని అనేక రకాలుగా వర్గీకరించడం జరిగింది. ప్రస్తుత వ్యాసంలో జానపదుని జీవన విధానాన్ని పరిశీలిద్దాం.

**1.హాస్యాత్మక పొడుపు కథలు :** జీవితం నవరసభరితంగా ఉండాలంటారు పెద్దలు. జానపదులు వాటిని ఆస్వాదిస్తూ, ఆనందంగా జీవించారు. ఆ ఆనందం అందరికి  అందనిది. “మనిషన్నాక కాస్త కళాపోషణ ఉండాలి” అన్నట్లు పొడుపు కథలని జానపదులు కళాత్మకంగా చెప్పుకుంటూ ఆనందిస్తారు.

1.చుట్టాన్ని కట్టేయ్,
దయ్యాన్ని ఇడిసిపెట్టి,
దుడ్డు పట్టుకొని రా ?

(చుట్టం – బర్రె (గేదె), దయ్యం – దుడ్డె, (దూడ), దుడ్డు – సర్వ (కడవ). ఈ పొడుపు కథలో భార్య తమ్ముడు (బామ్మర్ది) ఇంటికి వస్తే సరదాగా బావ

# 2.జానపద గేయాలలో ప్రజాజీవనం

మానవుని పుట్టుకకు మూలాలు తెలుసుకున్నా, జానపద గేయాల పుట్టుక మాత్రం తెలియలేదు. జానపద గేయ ఆవిర్భావాన్ని తెలుసుకోవడం అసాధ్యం అని జానపద పరిశోధకుల అభిప్రాయం. అందుకు ముఖ్య కారణం అవి మౌఖిక ప్రచారంలో ఉండడమే, జానపద గేయాలకున్న శక్తి, మరే ప్రక్రియలోనూ కనబడదు. అవి మౌఖికంగా దశ దిశల వ్యాప్తి చెంది, జానపద సాహిత్యంలో ప్రథమ స్థానాన్ని ఆక్రమించుకున్నాయని చెప్పవచ్చు. సంగీతానికి శిలలు కరుగుతాయని ఆర్యోక్తి ఉంది. నిజ జీవితంలో ఎవరు ఏ కార్యక్రమము చేసినా ముందుగా గుర్తుకొచ్చేది గేయమే. మానవుని పుట్టుక నుండి చావు వరకు నిరంతరం వెంటుండేది జానపద గేయమే అని చెప్పవచ్చు. కార్యక్రమ మధ్యలో జానపద గేయాలు లేకపోతే సభ వెలితిగా కనిపిస్తుంది.

ప్రాచీన కాలం నుండి నేటి వరకు మానవుడి వెంట ఉండి ముందుకు నడిపింది జానపద గేయమే. మౌఖిక ప్రచారంలో ఒక తరం నుండి మరో తరానికి సంక్రమిస్తూ తనదైన గుర్తింపును సంతరించుకుంది. జానపద గేయాలలో అనేక రకాల గేయాలు మనకు కన్పిస్తాయి. అవి పురుడు గేయాలు, పిల్లలకు వెంట్రుకలు తీయడం, ఆడపిల్ల పెద్ద మనిషి అయినప్పుడు పాడే గేయాలు, చీర కట్టించేటప్పుడు, పుట్టు పంచెలు, పెండ్లి చూపులు, వరపూజ, పెండ్లి, నాగవల్లి, స్త్రీ గర్భవతి అయినప్పడు, శ్రీమంతం మొదలైనవి గేయాలు వాడుకలో ఉన్నాయి. ఇవే కాకుండా వలస గేయాలు, పోరాట గేయాలు, విరహ గేయాలు, శృంగార గేయాలు, గ్రామ సంబంధి గేయాలు, సామజిక, ఆర్థిక, రాజకీయ, వృత్తి సంబంధి గేయాలు, మతం, పారమార్థిక, శ్రామిక గేయాలు, స్త్రీల గేయాలు, పిల్లల గేయాలు, అద్భుత, కరుణ, హాస్య రస మొదలైన గేయాలు వాడుకలో

ఉన్నాయి.

పూర్వం సినిమాల్లో జానపద కథాంశాలే ఎక్కువగా ఉండేవి. ఆధునిక సినిమాలలో కూడా జానపద గేయాలు అక్కడక్కడ కనిపిస్తున్నాయి.

ఉదాహరణ :

1. కాటమరాయుడా, కదిలే నరసింహుడా (అత్తారింటికి దారేది).

2. దంచవే మేనత్త కూతురా వడ్లు దంచవే నా గుండెలదరా (మంగమ్మ గారి మనవడు)

3. నాయుడోరి పిల్ల నీ మీద పూలు జల్ల,
నీ నాన్నెవరే పిల్ల మా మామే కాదా ? (ఆర్య సినిమా).

జానపద గేయాలు ఆనంద సమయాల్లోనూ, బాధల్లోనూ అనేకం వెలువడ్డాయి. జానపద గేయాలో ప్రజాజీవన విధానం తెలుస్తుంది. తరతరాల చరిత్ర ఈ గేయాలలో కన్నులకు కట్టినట్లు కనిపిస్తుంది. జానపద గేయాలలో కపిల పాటలు, విసురు రాతి పాటలు రాయలసీమ ప్రాంతానికి చెందినవి. జానపద గేయాలకు అధిక ప్రాచుర్యం కల్గించింది జానపద బిక్షుక గాయకులు.

ఉదాహరణ : పిచ్చుక గుంట్లు, శారదకాండ్రు, వీర ముష్టులు, జంగములు. అంతేగాకుండా పొట్టి శ్రీ రాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్. జానపద గిరిజన విజ్ఞాన పీఠం (వరంగల్) మొదలైనవి జానపద సాహిత్యంలో విశేష కృషి చేస్తున్నాయి.

**1. జానపద గేయ లక్షణాలు :** జానపద పరిశోధకులు జానపద గేయాలకు కొన్ని లక్షణాలను తెలపడం జరిగింది. అవి అజ్ఞాత కర్తృత్వం, సామూహిక పున:కర్తృత్వం. (It is not question of age or authorship that is important in a folk song but that of spontaneousness and beauty - Encyclopaedia of Britanica page: 16). (జానపద విజ్ఞాన అధ్యయనం- పుట 44), సాంప్రదాయిక మౌఖిక ప్రసరణ (traditional

## 3. ఉమ్మడి కరీంనగర్ జిల్లా జానపదుల సమాజం, భాష, సంస్కృతి

**1. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిచయం :** మానవ జీవితంలో గడిచిన కాలం తిరిగిరాదు, కాని గడిచిన ప్రతిక్షణం మరుపురాని చరిత్రగా రూపాంతరం చెంది చరిత్రలో చిరస్థాయిగా నిలిచి, ముందుతరాలకు మార్గం చూపుతుంది. పూర్వ కరీంనగర్ జిల్లా చరిత్ర ఇందుకు ఏ మాత్రం తీసిపోదని చెప్పవచ్చు. ఈ జిల్లా వేదనకు పుట్టినిల్లు, జ్ఞానానికి వెలుగు దివ్వె, పోరాటానికి సమర శంఖనాదం, శ్రమకు చిరునామా, దయ, కరుణలకు నిలయం, మానవత్వానికి పెట్టని కోట, తరతరాలు తరగని బానిసత్వం చేసిన నేల. అస్తిత్వం, హక్కుల కోసం పోరాడి గెలిచి పీడనను పారద్రోలి ఘనతకెక్కిన జిల్లా. పూర్వ కరీంనగర్ జిల్లా విలక్షణమైన జిల్లా, ఇక్కడ భిన్న మతాలు, భిన్న సంస్కృతి, సాంప్రదాయాలు అనేక రకాల భాషలు, మాండలికాలు, ఆచారాలు, కట్టుబాట్లు మనకు కనిపిస్తాయి. ఈ జిల్లాలో అనుబంధాలు, అనురాగాలు ఎంత బలంగా ఉంటాయో, కోపాలు, ద్వేషాలు అంతే బలంగా ఉంటాయి. ఇక్కడి ప్రజలు ఇతరులను ఎంత త్వరగా తమతో కలుపుకుంటారో అంతే త్వరగా మరిచిపోతారు. వీరు కలిసి ఉన్నన్నినాళ్ళు వారికి అన్ని విధాల సహాయం చేస్తుంటారు.

**1.1. ఉమ్మడి కరీంనగర్ పేరు - పూర్వాపరాలు :** రాజుల పాలన కాలంలో వారి పేరుమీద గ్రామాలకు పేర్లు పెట్టడం ఆనవాయితిగా ఉండేది. నేటికి పాలకుల పేరు మీద వారికి సంబంధించిన ప్రాంతాలకు వారి పేరును పెట్టడం కనిపిస్తుంది. కరీంనగర్ జిల్లా నిర్మాణం పాలకుల నుండే జరిగిందని, అభివృద్ధికి తోడ్పడిన వారి పేరు కారణంగా కరీంనగర్ ఏర్పండిదని కొందరు చరిత్రకారుల వాదన. అది సరియైన వాదన కాదని తోసిపుచ్చిన వారు ఉన్నారు. "హైదరాబాద్ రాజధానిగా ఆసఫ్ జాహీలు పరిపాలించే కాలంలో ఎల్గందుల ఖిల్లేదారుగా

సయ్యద్ కరీమొద్దీన్ అనే వ్యక్తి స్థాపించిన పట్టణము కాబట్టి కరీంనగర్ అనే పేరు వచ్చింది". (కరీంనగర్ జిల్లా చరిత్ర సంస్కృతి, జైశెట్టి రమణయ్య, 2014, పుట. 01) అని కొందరంటే, మరికొందరు సాధూ కరీముల్లా పేరు మీద కరీంనగర్ అనే పేరు వచ్చిందని వాదన కూడ కలదు. అందుకు ఆధారంగా కరీంనగర్ లోని కరీముల్లా టక్కియా అనే ఈ సాదువు సమాధిని చూపడం జరుగుతుంది. కరీంనగర్ ప్రాంతాన్ని తొలుత సబ్బినాడు, సపాదలక్ష, కోసవల, సవాలఖే, అరిపిరాలని, అలాగే 1905 పూర్వం ఎల్గందుల అని పిలిచేవారు. ఎల్గందుల చిన్న గ్రామం 1906 హైదరాబాద్ సంస్థానంలో జరిగిన జిల్లాల పునర్ వ్యవస్థీకరణ సందర్భంగా ఈ జిల్లా ఏర్పడింది. ఈ ఎల్గందుల ఖిల్లా ఆధారంగా కాకతీయులు, బహుమని సుల్తానులు, కుతుబ్ షాహీలు, మొఘలులు, ఆసఫ్ జాహీలు రాజ్య పాలన చేశారు. వీరి పాలన కాలంలో అనేక జల దుర్గాలు, గిరి దుర్గాలు, దేవాలయాలు, గడీలు, మంచినీటి బావులు నిర్మించబడ్డాయి.

**2.మానవ సమాజం – పరిణామక్రమం :** నాగరికత ఏర్పడక ముందు మానవుడు అడవుల్లో తిరుగుతూ, జంతువులను చంపుతూ ఆహారం సాధించుకునేవాడు. తదనంతర కాలంలో పనిముట్లు మరియు తాత్కాలిక నివాసం, పోడువ్యవసాయం, వ్యవహార భాషను ఏర్పరుచుకున్నాడు తరువాత స్థిర నివాసం కల్పించుకుని, ఒక సంఘాన్ని ఏర్పరుచుకున్నాడు. అలాంటి అనేక సంఘాల సమూహమే నేటి సమాజం. మానవుడు సంఘ జీవి, సంఘం లేకుండా జీవించలేడు. నేటి అత్యాధునిక సమాజానికి బీజాలు ఆదిమ మానవుని కాలంలోనే పడ్డాయని చెప్పవచ్చు. ఎఫ్.హెచ్ గిడ్డింగ్స్ ప్రకారం "సాముదాయికమైన ప్రయోజనాల కోసం అభిప్రాయ సామరస్యమున్న వ్యక్తులు ఒకరినొకరు గుర్తించి కలిసి మెలసి పని చేయడానికి ఏర్పడిన గుంపును సమాజమంటారు. నేటికి ఈ సూత్రాన్ని ప్రపంచం మొత్తం అనుసరిస్తుందని చెప్పవచ్చు. అందరి అభిప్రాయాలు కలిసిన సమాజాలు మాత్రమే ఎక్కువ కాలం కలిసి ఉన్నాయి. అభిప్రాయ భేదాలున్న

## 4.కరీంనగర్ జిల్లా జానపద కథలలో ప్రతిఫలించిన సామాజికాంశాలు

జానపద కథలు ప్రయోజనాన్ని ఆశించి పుట్టవు. పుట్టిన తరువాత ప్రయోజనాన్ని సంతరించుకుంటాయి. జానపద కథలు మౌఖిక ప్రచారంలో ఉండడం వలన అనేక మార్పులకు లోనౌతాయి. జానపద కథలు ప్రాంతాలని బట్టి మారుతూ ఉంటాయి. ఆ మార్పులలో హాస్యం, చమత్కారం, నీతి మొదలైన లక్షణాలు ఎక్కువగా చేరుతాయి. అంతే కాకుండా ఆయా ప్రాంతాల వివరాలు చేరి శ్రోతకు స్థానికతను తెలియజేస్తూ ఆనందింపజేస్తాయి.

జానపద కథలు ఒకే అంశంపై తీక్షణంగా సాగడం వలన పాఠకునికి, శ్రోతకి అందాల్సిన సందేశం త్వరగా అందుతుంది. జానపదుడు నిరంతరం శ్రమ చేయడం వలన, శ్రమకు సంబంధించిన కథలు ఎక్కువగా వెలువడ్డాయి.వారి శ్రమ విలువను ముందు తరాలకు ఈ జానపద కథలు తెలియజేసాయని చెప్పవచ్చు. జానపద కథలు జనుల సమస్యలపై పోరాటంతో ఆరంభమై ఉండవచ్చు. జానపదులు నిత్యం పోరాటం చేస్తూ జీవిస్తారు. గ్రామాలలో జీవిస్తూ, అధిక సంతానాన్ని పోషిస్తూ, అనేక సమస్యలు, అధికారుల ఆధిపత్యం, ప్రకృతి వైపరీత్యాలు, పంచభూతాల ఆగ్రహానికి గురియై వచ్చిన కష్టాలను నిరంతరం నెమరువేస్తూ వాటిని కథలలో నిగూఢించి ముందు తరాలకు చెప్తూ తగు జాగ్రత్తలు నేర్పిస్తారు.

పూర్వం పల్లెల్లోనే కాకుండా నగరాల్లో కూడా ముసలివారు కుటుంబ సభ్యులతో కలసి జీవించేవారు. ఆ కాలంలో ఉమ్మడి కుటుంబాలు ఎక్కువగా ఉండేవి. చిన్న పిల్లలకి రోజువారి రాత్రి కార్యక్రమాల్లో జానపద కథలు తప్పకుండా చెప్పేవారు. అలాంటి జానపద కథల వలన లాభం పొందిన వారిలో నేను కూడా ఉన్నాను. నేటి సమాజంలో ఉమ్మడి కుటుంబాలు పోయి ఎవరికి వారు

కావడం వలన వృద్ధులు అనాథల వలె వృద్ధాశ్రమాలలో కాలం వెళ్లదీస్తున్నారు.

మరి కొందరు వృద్ధ దంపతులు వారి పిల్లలతో కలసి జీవిస్తున్నా, వారితో మనసువిప్పి మాట్లడే వాతావరణం, పిల్లలకు కథలు చెప్పే అవకాశం లేక ఆధునిక యంత్రాల్లా జీవిస్తున్నారు తప్ప నిజమైన విజ్ఞానం అందించడంలేదని చెప్పవచ్చు. "పిల్లలచేత ఎన్ని మంచి పుస్తకాలు చదివించామన్నది ముఖ్యం కాదు. వారిని సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దామా లేదా" అని చూడాలంటారు స్వామి వివేకానంద. నేటి సమాజంలో ర్యాంకుల పంట పండిస్తున్నా, నైతిక విలువలు అడుగంటిపోయి సమాజాన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి.

ఆధునిక సమాజమే నైతిక విలువలను పాటించడం లేదంటే రాబోయే తరాల గురించి చెప్పనక్కర్లేదు. టెలివిజన్‌లకి రిమోట్‌వలెకీ ఇస్తే నడిచే యంత్రాల్లా మారుతారని చెప్పవచ్చు. పూర్వం కుటుంబాలలో సామరస్య ధోరణి ఎక్కువగా కనబరుస్తూ సమస్యలను అందరు సమిష్టిగా పరిష్కరించుకునేవారు. నేడు మానవుడు ఒంటరివాడైనాడు. ఆ పరిస్థితులన్ని జానపద కథలో చక్కగా చెప్పబడ్డాయి. ఆ జానపద కథలే నేడు రకరకాల కథలుగా అమలులోకి వచ్చాయని తెలుస్తుంది.

పూర్వ కాలంలో కథలు చెప్పమంటూ వేదించే పిల్లలు ఉండేవారు. టెలివిజన్, కంప్యూటర్, చరవాణి మొదలైనవి వచ్చిన తరువాత ఎక్కడ ఆ వాతావరణం కనిపించడం లేదు. వీటి కారణంగా సమాజంలో కథలు చెప్పే వృద్ధుల సంఖ్య తగ్గిపోయింది. ఈ జానపద కథల వలన 1.మార్గ దర్శకత్వం 2.సందేశం 3.సామాజిక పరిస్థితులు 4.రాజకీయ,ఆర్థిక వ్యవస్థ 5.భౌగోళికాంశాలు 6.శారీరక సమస్యలు - పరిష్కారాలు, 7.మానసిక 8.ఆధ్యాత్మికత 9.కట్టుబాట్లు 10.వివేకం కల్గించేవి 11.వ్యక్తిత్వ నిర్మాణ విషయాలు 12.దిశా నిర్దేశం 13.నైతిక విలువలు 14.మానవీయ విలువలు, దయ,

## 7.కరీంనగర్ జిల్లా జానపద కథలో ప్రతిఫలించిన భక్తిభావన

భారతదేశంలో అనేక మతాలు, అనేక కులాలు మనకు కనిపిస్తాయి. ప్రతి కులం, ప్రతి మతం ఒక దేవుడినో, దేవతనో, పూజించడం జరుగుతుంది. వీరి పూజ విధానమంతా జానపద కథలో మనం చూడవచ్చు. ఈ కథ నిరంతరం కాలంతో పోటిపడి పరుగెడుతూ ముందుతరాలకు అనేక జీవిత సత్యాలను, సూత్రాలను, దైవ సంబంధ విషయాలు, విధి విధానాలు, నమ్మకాలు, విశ్వాసాలు, ఆచారాలను తెలియజేస్తాయి. జానపదుల జీవితాన్ని ఉల్లాసంగా, ఉత్సాహంగా, నీతివంతంగా, నిరాడంబరంగా, చాకచక్యంగా, పట్టువిడుపుగా గడపడానికి జానపదులకు జానపద కథ తోడ్పాటు అవసరమౌతుంది. ఈ కథ సాహచర్యం వలననే అనేక సమస్యలను జానపదులు చాకచక్యంగా తొలగించుకుంటున్నారు.

**1.కరీంనగర్ జిల్లా పరిచయం :** తెలంగాణ జిల్లాలో కరీంనగర్ జిల్లాకు ప్రత్యేక స్థానం ఉన్నట్లు తెలుస్తుంది. ఈ జిల్లా తెలంగాణకు నడిబొడ్డులో ఉండడం మూలానా, ఇక్కడి సంస్కృతి, సాంప్రదాయాలు, కట్టుబాట్లు, ఆచారాలు, వేష భాషలు భిన్నగా ఉంటాయి. మానవ జీవితంలో గడిచిన కాలం తిరిగిరాదు, కాని గడిచిన ప్రతి క్షణం మరుపురాని చరిత్రగా రూపాంతరం చెంది, చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ముందు తరాలకు మార్గం చూపుతుంది. కరీంనగర్ చరిత్ర ఇందుకు ఏ మాత్రం తీసిపోదని చెప్పవచ్చు. హైదరాబాద్ రాజధానిగా ఆసఫ్జాహీలు పరిపాలించే కాలంలో ఎల్గందుల ఖిల్లేదారుగా సయ్యద్ కరీమొద్దీన్ అనే అధికారి స్థాపించిన పట్టణమే, నేటి కరీంనగర్ అని కొందరు భావించగా, మరికొందరు సాధు కరీముల్లా పేరును అనుసరించి కరీంనగర్ అను పేరు వచ్చినట్లు చెపుతుంటారు. ఈ జిల్లాను తొలుత సబ్బినాడు, సపాదలక్ష, కోసవల,

సవాలఖే, అరిపిరాల అని, 1905 కి పూర్వం ఎల్గందుల అని పిలిచినట్లు తెలుస్తుంది. 1906 హైదరాబాద్ సంస్థానంలో జరిగిన జిల్లా పునర్వ్యవస్థీకరణ సందర్భంగా ఈ జిల్లా ఏర్పడింది.

**2.కుటుంబ జీవన విధానంలో భక్తి :** జానపదుల జీవనంలో భక్తి అంతర్భాగంగా కనిపిస్తుంది. భక్తి లేని జానపదులు మనకు ఎక్కడ కనిపించరు. జానపద కథలో ఎక్కువ భాగం కుటుంబ జీవన వృత్తాంతంతోనే ఉంటాయి మరియు భక్తిభావాన్ని పెంపొందించేందుకు సహకరిస్తాయి. కుటుంబ జీవనాన్ని స్పృశించకుండా జానపదలు కథలు చెప్పడం నల్లేరుపై నడకలాగా సాగుతుందని చెప్పవచ్చు. జానపద కథలకు ఆయువు పట్టు కుటుంబమనే చెప్పాలి. జానపదుల కుటుంబ జీవనం నుండే అనేక కథలు ఉదయించి, ముందు తరాలకు కుటుంబ బాధ్యతను వివరించాయి. ఈ కథలలో జానపదుల పూజా విధానం, దైవం గొప్పతనం, నిబంధలను, అనుసరించాల్సిన విధానాలు చక్కగా వివరించబడ్డాయి.

**2.1.ఆచారాలు :** మానవుడు నిరంతరం క్రమం తప్పకుండా పాటించేవే ఆచారాలు. సమాజంలో కొన్ని ఆచారాలు వింతగానూ, వినోదంగానూ ఉంటాయి. ప్రతి గ్రామంలో ప్రజలందరికి తమకంటూ ప్రత్యేక ఆచారాలు ఉంటాయి. ఆ ఆచారాలను వారు తరతరాలుగా పాటిస్తూ ముందుతరాలకి వాటిని అందించారు. ఈ ఆచారాలు జరుపడానికి అనేక అప్పులు చేసిన గ్రామీణులు మనకు కనిపిస్తారు. మనకు కనిపించే అనేక ఆచారాలను గమనిస్తే అవి దేవుడిపై భక్తి లేదా భయంతో ఏర్పడినవే ఎక్కువగా ఉంటాయని తెలుస్తుంది. ఉదాహరణ : గురిగె కథ (పడాల శ్యామల, 34 సంవత్సరాలు, మున్నూరు కాపు, గొల్లపల్లి).

జానపద కుటుంబంలో చిన్నకోడలు పాత్రకు చాలా ప్రత్యేకతలు ఉంటుంది. అలాగే ఆ పాత్రకు కష్టనష్టాలు కూడా ఉంటాయి. పై కథలో మిగతా ఆరుగురు కోడళ్ళు పొలం నుండి వచ్చేసరికి చిన్నకోడలికి ఇంటిలోని పని పూర్తికావాలి.

# 10.ధర్మపురి మండల జానపదుల భాష, సంస్కృతి

జానపద సాహిత్య ముఖ్య లక్షణం మౌఖిక ప్రసారం. “ముఖే ముఖే సరస్వతి” అన్నట్లు ఒకరి నుండి మరొకరికి, ఒక ప్రాతం నుండి మరొక ప్రాంతానికి జానపద సాహిత్యం ప్రసారమౌతుంది. ఈ ప్రసార క్రమంలో అయా ప్రాంతాల ఆచారాలను, విశ్వాసాలను నిక్షిప్తం చేసేది జానపద సాహిత్యం అని తెలుస్తోంది. జానపద సాహిత్యానికి ప్రత్యేక కవి ఉండదు, నిరక్షరాస్యుల నుండి వెలువడే ఆశు కవిత్వమే జానపద సాహిత్యం. నిరంతరం శ్రమ చేస్తూ ఆ శ్రమ మరువడానికి జానపదులు చేసే ప్రయత్నమే జానపద పాటగా ఉద్భవించింది. జానపదుని కష్టసుఖాలను కలగలపి ముందు తరాలకు మార్గదర్శకత్వం చేస్తే అది జానపద కథగా రూపొందింది. జానపద సాహిత్యం ఆనందాన్ని, ఆహ్లాదాన్ని కల్గిస్తునే పరోక్షంగా పథ నిర్ధేశం చేస్తుంది. పూర్వం జానపద సాహిత్యంలో కథల ద్వారా విద్యా బోధన చేసినట్లు విష్ణుశర్మ హితోపదేశం కథల ఆధారంగా తెలుస్తుంది. పూర్వం గురుకులాల్లో మౌఖికంగా విద్యను నేర్పే సాంప్రదాయం ఉండేది.

మన భారతీయ సాంప్రదాయంలోని వేదాలకు, ప్రాచీన గ్రంథాలకు జానపద కథలే మూలమని పలువురు పండితులు అభిప్రాయం. ప్రాచీన వేదాల్లో ఉన్న గేయాలు వీరగాథలు, నమ్మకాలు, విశ్వాసాలు, ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలు, మంత్రోచ్చారణలు, కర్మకాండలు అన్ని జానపద సాహిత్యం అని తెలుస్తుంది.

రామాయణ, మహాభారతాలు జానపద కథలకు, ఐతిహ్యాలకు మూల కేంద్రాలు. ఉపనిషత్తుల్లోను, జాతక కథల్లోను అనేక గాథలు ఉన్నాయి, బృహత్కథలో జానపద కథలు, కట్టుకథలు అపరిమితాలు. అష్టాదశ పురాణాలు,

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Bhojanapadam**

* * *